క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

కోస్గి: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోస్గి సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు మంగళవారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ బాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధిలో 3 ద్విచక్ర వాహనాలు పట్టుబడినట్లు తెలిపారు. జిల్లా అధికారి సమక్షంలో వేలం వేస్తున్నట్లు.. ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

'ధర్మాగ్రహ దీక్ష జయప్రదం చేయాలి'

నారాయణపేట రూరల్: ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం జిల్లా కేంద్రంలో వివేకానంద పార్క్ దగ్గర మంగళవారం 5వ తేదీన నిర్వహించనున్న ధర్మాగ్రహ దీక్షలో టీచర్లు పాల్గొని జయప్రదం చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి కోరారు. సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, నూతన పీఆర్సీ ప్రకటించాలన్నారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థిని



మాగనూర్(కృష్ణ): నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో కృష్ణ మండలం కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తనూజ (8వ తరగతి) ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు జీహెచ్‌ఎం సంతోషి తెలిపారు. జిల్లా స్థాయిలో రెండో ర్యాంక్ సొంతం చేసుకోవడం సంతోషించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిములు, నరేందర్, ఉష, ఖాసీం అలీ, రమేష్, సౌమ్య, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం చెల్లించాలని వినతి

నారాయణపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా ఆగస్టులో నియమించిన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ అందించాల్సిన గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు సోమవారం డీఈవో అబ్దుల్ ఘనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మూడు నెలల వేతనం ముందస్తుగా జిల్లాకు అందించిందని, బోధన ప్రారంభమై నెలన్నర గడుస్తున్న పారితోషకం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు అభిలాష్, రోహిత్, కృష్ణ కుమార్, నరేష్, వెంకటయ్య, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

'త్వరలో టీడీపీకి పూర్వ వైభవం'

కోస్గి: తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం రానుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సిములు అన్నారు. సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త నిరాశ చెందకుండా పార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సామల వెంకట్ ప్రసాద్, డీకే రాములు, కుమ్మరి అంజిలయ్య, అచ్యుతారెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు యథావిధిగా నడిపించాలి

మాగనూర్: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో ప్రభుత్వ పాఠశాలలు మధ్యాహ్నం వరకు నడిపించడాన్ని మహాత్మ జ్యోతిబాపులే విగ్రహ కమిటీ వ్యవస్థాపకుడు కేవీ నర్సింహ తప్పుబట్టారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..అధికారులు కులగణన ఉదయం సమయంలో చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాము, రాఘవేంద్ర, శేఖర్, శంకర్, ఎల్లప్ప, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

నేడు పట్టుబడిన ఇసుక వేలం

కోస్గి: ఇటీవల ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని ఇసుక సీజ్ చేశామని.. మంగళవారం పట్టుబడిన మూడు ట్రాక్టర్ల ఇసుక వేలం వేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలం ఉంటుందన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

'కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి'

అమరచింత: అమరచింత, ఆత్మకూర్ మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సీపీఐ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు అన్నారు. మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



కృష్ణలో శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జానయ్య

నారాయణపేట రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సుదర్శన్ అన్నారు. నారాయణపేట మండలంలో సర్వేకు హాజరవనున్న ఉపాధ్యాయులకు సోమవారం జాజాపూర్ రైతు వేదికలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సూచించిన ఆదేశాల ప్రకారం సర్వే చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో బాలాజీ, ట్రైనీలు రఘువీర్, రవికుమార్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుంచి 18వ తేది వరకు నిర్వహించనున్న సమగ్ర సర్వేలో భాగంగా సోమవారం మాగనూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యూమరేటర్స్, సూపర్‌వైజర్స్ మాస్టర్స్ ట్రైనర్స్ తిమ్మన్న, బలరాం శిక్షణ ఇచ్చారు. 51 మందిని ఎన్యూమరేటర్లుగా, ఐదు మందిని సూపర్‌వైజర్లుకు శిక్షణ ఇచ్చారు. ఈ నెల 19 నుంచి 30వ తేది వరకు సేకరించిన డేటా ఎంట్రీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రహ్మతుద్దీన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: కులగణన కార్యక్రమం విజయవంతం చేయాలని మక్తల్ ఎంపీడీవో రమేష్ అన్నారు. సోమవారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయంలో కుల గణనపై సమావేశం నిర్వహించారు. మండంలోని దాదాపు 107 మంది సిబ్బంది నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ బస్వరాజ్, శివశంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరులో..

ఊట్కూరు: ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ప్రత్యేకాధికారి ఉమాకాంత్ అన్నారు. సోమవారం ఊట్కూరులోని రైతు వేదిక భవనంలో ఎన్యూమనేటర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో సుమారు 13241 కుటుంబాలను 104 బ్లాక్‌లుగా విభజించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవి, ఎంపీడీవో ధనుంజయ్యగౌడ్, అధికారులు లక్ష్మీనర్సింహ రాజు, రాఘవేందర్‌రెడ్డి, చేతన్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేని సర్వే చేపట్టాలి..

మాగనూర్(కృష్ణ): సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే తప్పులు లేకుండా చేయాలని కృష్ణ ఎంపీడీవో జానయ్య, తహసీల్దార్ దయాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం కృష్ణ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయంలో కులగణనపై ఉపాధ్యాయులకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణ్, ఎమ్మార్ అజయ్, ఏవో సుదర్శన్‌గౌడ్, ఎంపీవో విజయలక్ష్మీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.



ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తున్న సూర్యప్రకాష్

● సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో జానయ్య, తహసీల్దార్ దయాకర్‌రెడ్డి అన్నారు. కృష్ణ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయంలో సోమవారం కులగణనపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణ్, ఎమ్మార్ అజయ్, ఏవో సుదర్శన్‌గౌడ్, ఎంపీవో విజయలక్ష్మీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నర్వలో..

నర్వ: సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనువాసులు అన్నారు. సోమవారం రైతు వేదికలో నిర్వహించిన ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మండలంలో 68 మంది ఎన్యూమరేటర్లను నియమించినట్లు తెలిపారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడిగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాఘవేందర్, ఎంఈవో రామకృష్ణ, ఏపీఎం చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోస్గి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కోసం ఎంపిక చేసిన సిబ్బంది పక్కాగా విధులు నిర్వహించాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్స్, సూపర్ వైజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సర్వేకు సంబంధించిన విధి విధానాలు, నిబంధనలు సమగ్రంగా వివరించారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు నమోదు చేయాలన్నారు. కోస్గి మండలంలో 26 గ్రామ పంచాయతీల పరిధిలో అధికారికంగా 11809 ఇళ్లు ఉన్నట్లు, మున్సిపల్ పరిధిలోని 16 వార్డుల పరిధిలో 6000 ఇళ్లు గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజ్, ఎంఈవో శంకర్ నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సర్వేపై శిక్షణ కార్యక్రమం..

మద్దూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై శిక్షణ కార్యక్రమం సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ట్రైనర్లు సూర్యప్రకాష్, వెంకట్‌రెడ్డి నిర్వహించారు. ఉమ్మడి మండలంలోని 49 గ్రామ పంచాయతీల్లో 101 మంది ఎస్‌జీటీలు, 23 మంది పంచాయతీ కార్యదర్శులు, 5 గురు సీఆర్పీలు, 4 గురు హెచ్‌ఎంలు, 5 గురు జూనియర్ అసిస్టెంట్లను వినియోగిస్తున్నట్లు ఎంపీడీవో నర్సింహారెడ్డి తెలిపారు. ఈ నెల 6 నుంచి చేపట్టే సర్వే సమగ్రంగా చేపట్టాలని సూచించారు. అనంతరం వారికి మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో మద్దూరు, కొత్తపల్లి తహసీల్దార్లు మహేష్‌గౌడ్, అనంద్‌కుమార్, ఎంపీవో రామన్న, సూపరింటెండెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జాజాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో



నర్వలో మాట్లాడుతున్న ఎంపీడీవో

జోనల్ పోటీలకు మాగనూర్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న పీడీ రాకేష్

మాగనూర్: నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నీహారిక (9వ తరగతి) లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, శివ (9వ తరగతి) హై జంప్‌లో జిల్లా మొదటి స్థానం సాధించినట్లు పీడీ రాకేష్ తెలిపారు.వీరు మంగళవారం 5వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మురళీధర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు.

నిషేధిత గుట్కాప్యాకెట్లు స్వాధీనం



నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో సురేష్‌కి చెందిన కిరాణా షాపులో నిషేధిత అంబర్, జర్దా గుట్కా ప్యాకెట్లను టాస్క్‌ఫోర్స్, నారాయణపేట పోలీసులు పట్టుకున్నారు. రూ.7800 విలువ గల గుట్కా ప్యాకెట్లు పోలీసు స్టేషన్‌కు తరలించారు. యజమాని సురేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించం

మక్తల్: రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్‌ఎస్ మక్తల్ నియోజకవర్గ నాయకుడు రాజుల ఆశిరెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ మండలం గుడిగండ్ల వద్ద లక్ష్మీ దుర్గా కాటన్‌మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కొందరు రైతులకు సంబంధించిన పత్తి తీసుకోవడం లేదన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం.. ప్రభుత్వం తయారు చేసిన లిస్టులు పంపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కురుమయ్య, నర్సిరెడ్డి, కిష్టప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, జయానంద్, నర్సింహరెడ్డి, లింగంగౌడ్, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆశిరెడ్డి

బీసీ కులగణనపై హర్షం

మాగనూర్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణనపై బీసీలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లను ఒత్తిడి చేసి వివిధ గ్రామాల్లో లక్షల్లో పనులు చేయించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. నేడు బిల్లులు చెల్లించాలని ధర్నాలు చేపడితే బీఆర్‌ఎస్ నాయకులు మద్దతు తెలుపడం ఎంత వరకు సమంజసమన్నారు.

విగ్రహ నిర్మాణానికి భూమిపూజ



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ పెద్దలు

మాగనూర్: మండలంలోని అడవిసత్యారంలో అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అడవిసత్యారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివరాంరెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో జయనంద్‌రెడ్డి, పృథ్వీరాజు, పోలప్ప, శ్రీనివాసురెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటేష్, రాము, బోడి నర్సిములు, బాలకృష్ణ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

ఆత్మకూర్: ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని, పీహెచ్‌సీల్లో అసాధారణ ప్రసవాలతో పాటు అన్ని రకాల వైద్యసేవలు, పరీక్షలు ఉచితంగా జరుగుతున్నాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక ఎంజీ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వాస్పత్రిలో సుదీర్ఘకాలంగా ఎంఎస్‌ఓగా విధులు నిర్వహిస్తున్న ఖాజపాషా పదవీ విరమణ కార్యక్రమానికి డీఎంహెచ్‌ఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ అస్పత్రుల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని, రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్‌చౌదరి, హరినారాయణ, విక్రమ్, నిస్సార్‌అహ్మద్, కల్పన, అంజలి, సూపర్‌వైజర్లు సురేందర్‌గౌడ్, నారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



ఆశన్‌పల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

దామరగిద్ద: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, విండో అధ్యక్షుడు ఈదప్పలు అన్నారు. సోమవారం మండలంలోని ఆశన్‌పల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, శరణప్ప, సదానందం, రఘు, ఖాజా, వెంకట్రామరెడ్డి, మాణిక్యప్ప, నర్సప్ప, రవిందర్‌రెడ్డి ఏకేపీ ఏపీఎం నర్సిములు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న లక్ష్మారెడ్డి

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం..

మక్తల్: మక్తల్ మండలం లింగంపల్లిలో సోమవారం సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, మార్కెట్ కార్యదర్శి చంద్రశేఖర్, దుర్గా ప్రసాద్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెకు ఆర్టీసీ సౌకర్యం

కోస్గి: ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆర్టీసీ సీఐ అలివేలమ్మ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్టీసీకి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ మేరకు సోమవారం కోస్గి బస్ డిపో పరిధిలో నూతనంగా రెండు బస్ సర్వీసులను ఆర్టీసీ అధికారులతో కలిసి ఆమె ప్రారంభించారు. కోస్గి నుంచి దౌల్తాబాద్ మండలం మీదుగా, కోస్గి నుంచి దుద్యాల్ మీదుగా పరిగి, వికారాబాద్, సదాశివపేట వరకు సర్వీసులు నడుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఎఫ్ చంద్రనాయక్, ఎస్ఎం వెంకటేష్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బస్ సర్వీస్ ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సబ్సిడీ ప్రొసిడింగ్స్ అందజేస్తున్న కిష్టారెడ్డి

మరికల్: ప్రభుత్వం పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి కిష్టారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. మండలంలోని చిత్తనూర్‌లో సోమవారం సబ్సిడీ గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన ప్రొసిడింగ్స్ వారు అందజేశారు. 235 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్యమోహన్‌రెడ్డి, వీరన్న, మురళి, రామకృష్ణ, హరీష్, రఘు, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

'దాహార్తి తీర్చడం ఆనందంగా ఉంది'

మరికల్: చిత్తనూర్ గ్రామస్తుల దాహార్తి తీర్చడం కోసం మంచినీటి ప్లాంట్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్ని సూర్య చంద్ర ఫౌండేషన్ సంస్థ అధినేత సూర్యమోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని చిత్తనూర్ పంచాయతీ కార్యాలయంలో ఫౌండేషన్ తరపున ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొంత కాలంగా ఫ్లోరైడ్ నీళ్లతో అనారోగ్యం బారిన పడుతున్న ప్రజల ఇబ్బందులను గ్రామ యువకులు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రూ.5 లక్షల సొంత నిధులతో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేయించామన్నారు. కార్యక్రమంలో నర్వ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చెన్నయ్య, వీరన్న, హరీష్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, మురళి, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహరెడ్డి, రామకృష్ణారెడ్డి, రఘు, రాజు, సత్యన్న, ఖాజా, ఆంజనేయులు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న సూర్య మోహన్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ శివారెడ్డి



కిష్టాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకట్రామ్‌రెడ్డి

నారాయణపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ప్రారంభించారు. రైతుల తరఫున సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పర్ణికా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందె అనసూయ, మార్కెట్ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, డైరెక్టర్ శరణప్ప, కౌన్సిలర్ సలీం, మార్కెల్ కార్యదర్శి భారతి, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని కిష్టాపూర్, కొండాపూర్, హనుమన్‌పల్లి గ్రామాల్లో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళారుల నుంచి రైతులు ఇబ్బందులు పడకుండా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం హన్మంతు, మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జగన్నాథ్‌రెడ్డి, విండో సీఈవో వెంకట్‌రాములు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

● యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక సదర్

దామరగిద్ద: సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని సంజీవరాయచౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాల్‌రెడ్డి, విండో అధ్యక్షుడు ఈదప్ప, యాదవ నాయకులు నారాయణ, చౌడప్పలు మాట్లాడారు. సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించడంతో యాదవుల ఆత్మగౌరవం పెరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాజా, అంజప్ప, రఘు, వెంకట్రాములు ఆనంద్, నాగప్ప, వెంకటప్ప, రాములు, శ్రీనివాస్, కృష్ణయ్య పాల్గొన్నారు.



దామరగిద్దలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ హేయమైన చర్య



మరికల్‌లో అరెస్టైన మాజీ సర్పంచ్‌లు

మరికల్: పెండింగ్ బిల్లులు చెల్లించాలని పోరాటం చేస్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు లంబడి తిరుపతయ్య అన్నారు. సోమవారం గత ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరిన మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం నిరకుశ పాలనను తల్లపిస్తుందన్నారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోపి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ సుమంగళను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

మాజీ సర్పంచ్‌ల హౌస్ అరెస్ట్..

ఊట్కూరు: ఊట్కూరు మండలంలో సోమవారం పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెండింగ్ బిల్లులు మంజూరుకు ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో గృహ నిర్బంధం చేశారు. తిప్పరాస్‌పల్లి మాజీ సర్పంచ్ సుమంగళ, పెద్దపొర్ల మాజీ సర్పంచ్ రవి కుమార్, లక్ష్మీపల్లి మాజీ సర్పంచ్ భాస్కర్, బిజ్వార్ మాజీ సర్పంచ్ యశోదమ్మను ఎస్ఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో గృహ నిర్బంధం చేశారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

మాగనూర్: మండలంలోని గురువలింగంపల్లి గ్రామ పాఠశాల నుంచి మాగనూర్ పాఠశాలకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు బలరామ్‌ను ఎంఈవో మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డి, రవి, సీఆర్పీ కృష్ణయ్య, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.



బలరామ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
నారాయణపేట జి. వెంకటేష్ గౌడ్ - 96666 52077
మక్తల్ మల్లేష్ - 83099 46853
కోస్గి కె. రమేష్ - 99486 98552

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

యాడ్స్ మేనేజర్ 9951602829
జావిద్ : 90109 62007